## నిషేధిత వ్యాపారాలు చేస్తే
# చర్యలు తప్పవు
### తహసీల్దార్ రాజు

### ఇద్దరు గుడుంబా తయారుదారుల బైండోవర్

నెల్లికుదురు, అక్టోబర్ 12 : గుడుంబాను తయారు చేసి విక్రయించడం, అక్రవంగా ఇసుక రవాణా చేయడం వంటి నిషేధిత వ్యాపారాలు చేస్తే కఠిన చర్యలు తప్పవని తహసీల్దార్ రాజు అన్నారు. గుడుబా విక్రయిస్తున్న మండలంలోని నర్సింహులగూడెం గ్రామానికి చెందిన బానోత్ బుజ్జి, కాస్య తండాకు చెందిన హట్యాను ఎక్సైజ్ కానిస్టేబుల్ గౌస్ గురువారం తహసీల్దార్ ఎదుట బైండోవర్ చేశారు. మరోసారి గుడుంబా తయారు చేస్తే రూ. లక్ష జరిమానా విధించాలని, లేని పక్షంలో జైలుకు పంపించాలని సమ్మతి పత్రాన్ని వారి నుంచి తహసీల్దార తీసుకున్నారు. గడుంబా తయారు చేసినా, విక్రయించినా కఠినమైన కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

**CHANGE OF NAME**

I, **KASANABOINA VENKATESHWARLU** S/o Parvathalu (New Name) previously called **KASANABOINA VENKANNA** S/o Parvathalu (Old Name) and Residing at # 3-114/7, Beerappa Nagar, Thorrur, Mdl: Thorrur, Dist. Mahabubabad, T.S., India and solemnly declare.

**VEHICLES FOR SALE**

★AP24TA 6895 2011 EICHER 11.10 FBT Auction Date: 14-10-2023, Place: Shriram Auto Mall, India Ltd., Warangal. Cont: SHRIRAM FINANCE LIMITED, H.No. 15-1-237, 2nd Floor, Opp: LB College, Mulugu Road. Cell: 9849981545.
NTW-00

**WANTED**

★రామకృష్ణ గ్రూప్ Hyd, VJA శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల సేవకు, బేబి కేర్, ఇంటి/ వంటపని చేయుటకు వర్కర్స్ కావలెను. భో|| + వ|| + జీతం: 15–22 వేలు. ఏజెంట్లకు 5000/– కమీషన్. ఫోన్: 9281452833, 9281452844.
NT-320501

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

**For Classified Ads**
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777618
9182777213
WARANAGAL
9182777556
9182777557
9182777558
JAYASHANKAR BHUPALPALLY
9182777559
MULUGU
9182777135
MAHABUBABAD
9182777554
JANGAON
9182777565

# ఎన్నికలకు సన్నాహాలు

- పకడ్బందీ ఏర్పాట్లు చేస్తున్న జిల్లా యంత్రాంగం
- సెక్టోరియల్ అధికారుల నియామకం, కలెక్టరేట్‌లో శిక్షణ
- ఎన్నికల విధులకు 3,500 మంది ఉద్యోగుల గుర్తింపు
- సమస్యాత్మక ప్రాంతాలపై ప్రత్యేక నిఘా
- చెక్ పోస్టుల ఏర్పాటు..., తనిఖీ ముమ్మరం
- రాజకీయ పార్టీలతో జిల్లా ఎన్నికల అధికారి సమావేశం
- ఎన్నికల నియమావళిపై అవగాహన
- ఓటర్లు 6,47,649 మంది..
  ఓటు హక్కు నమోదుకు 30వరకు అవకాశం


రాజకీయ పార్టీల నేతలతో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ శశాంక

మహబూబాబాద్, అక్టోబర్12 (నమస్తే తెలంగాణ) : అసెంబ్లీ ఎన్నికల నిర్వహణకు అధికార యంత్రాంగం పకడ్బందీగా ఏర్పాట్లు చేస్తున్నది. ఇప్పటికే సిద్ధమైన ఓటర్ల జాబితాను నియోజకవర్గాలు, మండలాల వారీగా రెడీ చేస్తున్నది. ఈ నెల 30 వరకు కొత్తగా ఓటు హక్కు నమోదు చేసుకొనేందుకు అవకాశం ఉండడంతో ఆ దిశగా అధికారులు యువతకు అవగాహన కల్పిస్తున్నారు. జిల్లాలో ఉన్న పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లకు మౌలిక వసతులు ల్పించేలా ఏర్పాట్లు చేస్తున్నారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించి, వాటి వద్ద పటిష్ట బందోబస్తును ఏర్పాటు చేసేందుకు కసరత్తు చేస్తున్నారు. జిల్లాలోని ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద ఓటర్లకు ఇబ్బంది కలుగకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేస్తున్నారు. వచ్చేనెల 30న నిర్వహించే పోలింగ్‌కు కోసం చకచకా ఏర్పాట్లు చేస్తున్నారు. ఇప్పటికే జిల్లా ఎన్నికల అధికారి శశాంక పలు విభాగాలకు నోడల్ అధికారులు, సెక్టార్ అధికారులను నియమించి, కలెక్టరేట్‌లో జిల్లా అదనపు కలెక్టర్ డేవిడ్, ఉద్యానశాఖ అధికారి సూర్యనారాయణ ఆధ్వర్యంలో ప్రత్యేక శిక్షణ ఇస్తున్నారు. జిల్లా సరిహద్దు ప్రాంతాలైన మరిపెడ, గూడూరు, తొర్రూరు, కేసముద్రం, కురవి, బయ్యారం తదితర ప్రాంతాల్లో చెక్ పోస్టులను ఏర్పాటు చేసి నిత్యం వచ్చిపోయే వాహనాలను తనిఖీలు చేస్తున్నారు. ఈనెల 4న విడుదల చేసిన తుది ఓటర్ల జాబితా ప్రకారం జిల్లాలో 6,47,649మంది ఓటర్లు ఉన్నారు. ఇందులో 3,20,503 మంది పురుషులు కాగా, 3,27,078 మంది మహిళలు, ఇతరులు 68మంది ఉన్నారు. మహబూబాబాద్ అసెంబ్లీ పరిధిలో 2,45,765 మంది, డోర్నకల్ అసెంబ్లీ పరిధిలో 2,14,154 మంది ఓటర్లు ఉన్నారు. ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తున్నారు. మహబూబాబాద్‌లో 283, డోర్నకల్‌లో 256 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయనున్నారు. ఇప్పటికే ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చినందున జిల్లా వ్యాప్తంగా నిఘా పెంచారు. కోడ్ అమలుకు నోడల్ అధికారితో పాటు అధికారుల బృందాలను ప్రత్యేకంగా ఏర్పాటు చేశారు. కోడ్ ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటున్నారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘించకుండా సహకరించాలని ఇప్పటికే రాజకీయ పార్టీల నాయకులతో జిల్లా ఎన్నికల అధికారి శశాంక సమావేశం నిర్వహించి సహకరించాలని సూచించారు. నిబంధనలు, నియమావళిని స్పష్టంగా వివరించారు. నిబంధనలకు విరుద్ధంగా ఎలాంటి కార్యక్రమాలు చేపట్టొద్దని వారికి వివరించారు.



ఈవీఎం గోదాము

### సెక్టోరియల్ అధికారులకు శిక్షణ

జిల్లా ఎన్నికల అధికారి ఇప్పటికే పలువురిని సెక్టోరియల్ అధికారులుగా నియమించి, కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో వారందరికీ శిక్షణ ఇస్తున్నారు. జిల్లా అదనపు కలెక్టర్ డేవిడ్, నోడల్ అధికారి సూర్యనారాయణ ఆధ్వర్యంలో శిక్షణ ఇప్పిస్తున్నారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి, ఎన్నికల్లో నిర్వర్తించాల్సిన విధులను క్లుప్తంగా వారికి వివరిస్తున్నారు. సెక్టోరియల్ అధికారులతో బుధవారం జిల్లా ఎన్నికల అధికారి సమావేశం నిర్వహించి విధులపై అవగాహన కల్పించారు. గురువారం కలెక్టరేట్‌లో సెక్టోరియల్ అధికారులకు శిక్షణ ఇచ్చారు. పోలింగ్ కేంద్రాల్లో ఓటర్ల కోసం తాగునీరు, కుర్చీలు, విద్యుత్, తదితర సామగ్రి ఉండేలా చూసుకోవాలని వారికి సూచించారు.

### విధుల్లో 3,500 మంది..

ఎన్నికల విధులు నిర్వర్తించేందుకు జిల్లాలో 3,500మంది ఉద్యోగులను గుర్తించారు. పోలింగ్, కౌంటింగ్‌తో ఇతర అవసరాల కోసం ప్రాథమికంగా ఉద్యోగులను ఎంపిక చేశారు. త్వరలోనే వీరందరికీ శిక్షణ ఇవ్వనున్నారు. మహబూబాబాద్, డోర్నకల్ అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో 539 పోలింగ్ కేంద్రాల్లో సుమారుగా 2,400 మంది, తొర్రూరు, పెద్దవంగర, కొత్తగూడ, గంగారం, బయ్యారం, గార్ల మండలాల పరిధిలోని పోలింగ్ కేంద్రాల్లో పని చేసేందుకు 600 మంది ఉద్యోగులను ఎంపిక చేశారు. అత్యవసర సమయంలో విధులు నిర్వర్తించేందుకు మరో 500 మంది ఉద్యోగులను వెయింటింగ్‌లో పెట్టారు. ఎన్నికల విధుల నిర్వహణలో ఎవరైనా అనారోగ్య సమస్యలు తలెత్తితే, వారి స్థానంలో కొత్త సిబ్బందిని నియమించేందుకు కొంతమంది ఉద్యోగులను వెయింటింగ్ పెట్టనున్నారు.

### ఓటర్లు 6,47,649 మంది..

జిల్లాలో 6,47,649 మంది ఓటర్లు ఉన్నట్లు అధికారులు ప్రకటించారు. మహబూబాబాద్ నియోజకవర్గం పరిధిలో 1,21,441 మంది పురుషులు, 1,24,289 మంది మహిళలు, ఇతరులు 35 మంది.. మొత్తం 2,45,765మంది ఉన్నారు. డోర్నకల్ నియోజకవర్గంలో 1,05,886 పురుషులు, 1,08,242 మంది మహిళలు, ఇతరులు 26మంది, మొత్తం 2,14,154 మంది ఓటర్లు ఉన్నారు. ఇక పాలకుర్తి నియోజకవర్గ పరిధిలోని తొర్రూరులో 65,497 మంది, పెద్దవంగర మండలంలో 26,207 మంది ఓటర్లు, ములుగు నియోజకవర్గ పరిధిలోని కొత్తగూడలో 22,567, గంగారంలో 8,627 మంది, ఇల్లందు నియోజకవర్గ పరిధిలో బయ్యారం మండలంలో 35,566, గార్ల మండలంలో 29,242మంది ఓటర్లు ఉన్నారు. 18మండలాల పరిధిలో 6,47,649 మంది ఓటర్లు ఉన్నారు.

# ఎన్నికల వివరాలు మీడియా సెంటర్ నుంచే..

### కలెక్టర్ శశాంక

మహబూబాబాద్, అక్టోబర్ 12: ఎన్నికలకు సంబంధించిన ప్రతి అంశాన్ని మీడియా సెంటర్ నుంచే వెల్లడిస్తామని కలెక్టర్ కే శశాంక తెలిపారు. గురువారం సమీకృత జిల్లా అధికారుల సముదాయంలో జిల్లా పౌరసంబంధాల అధికారి కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన మీడియా సెంటర్, మొదటి అంతస్తులో ఏర్పాటు చేసిన ఇంటిగ్రేటెడ్ కంట్రోల్ రూమ్‌ను ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఎన్నికల సంఘం ఆదేశాలతో జిల్లా స్థాయిలో మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటీ ఏర్పాటు చేశామన్నారు. జాతీయ, ప్రాంతీయ పార్టీల ప్రచురణ పత్రాలు, గోడ పత్రికలు, సామాజిక మాధ్యమాల్లో ప్రకటనల కోసం ఈ సెంటర్ నుంచే అనుమతులు ఇవ్వబడుతాయన్నారు. నిర్దేశించిన పత్రాలలో దరఖాస్తు చేసుకోవాలన్నారు.రాజకీయాలకు సంబంధించిన ప్రకటనలను టీవీల ద్వారా కానీ, కేబుల్ నెట్‌వర్క్ ద్వారా కానీ ప్రచారం చేసేందుకు ముందస్తుగా అనుమతులు పొందాలన్నారు. అనుమతి లేకుండా ఎలాంటి ప్రచురణలు, ప్రకటనలు చేసినా నిబంధనల ఉల్లంఘున కింద పరిగణిస్తామన్నారు. బల్క్ ఎంఎంఎస్‌లు కానీ, ఎస్ఎంఎస్‌లు కానీ, సినిమాలో ప్రకటనలు కానీ, ఎఫ్ఎం, రేడియో ప్రకటనలు జారీ చేసినట్లయితే జిల్లా ఎన్నికల అధికారి అనుమతి పొందాలన్నారు. నమోదు చేసుకున్న జాతీయ, ప్రాంతీయ పార్టీలు, ఎన్నికల పోటీల బరిలో ఉన్న అభ్యర్థులు తప్పనిసరిగా మూడు రోజుల ముందుగా, నమోదు చేసుకోని పార్టీలు, ఇతరులు ఏడు రోజుల్లో అనుమతి పొందాలన్నారు. మొదటి అంతస్తులోని ఇంటిగ్రేటెడ్ కంట్రోల్ రూం (ఫిర్యాదుల స్వీకరణ, సమాధాన కేంద్రం)1950కు ఫోన్ ద్వారా, సీ విజిల్ ద్వారా ఫిర్యాదు చేయాలని కోరారు. పొలిటికల్‌గా ఎలాంటి ఖర్చులు చేసినా నిఘా ఉంచి నమోదు చేయడం, కమాండ్ కంట్రోల్ రూమ్ ద్వారా పర్యవేక్షించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పశుసంవర్ధక శాఖ అధికారి సుధాకర్, గ్రౌండ్ వాటర్ అధికారి సురేశ్, డీపీఆర్వో కార్యాలయ సిబ్బంది, అధికారులు పాల్గొన్నారు.



మీడియా సెంటర్‌ను పరిశీలిస్తున్న కలెక్టర్ శశాంక